కథ

## గ్లోబల్ హాస్పటల్స్-ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక


కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన

శృంగార కథ

# రాజు-రాణి-మంత్రి-పనిమనిషి-డాక్టర్

**రాత్రి ఎనిమిదింటికి భోజనంచేసి టీవీలో సీరియల్ చూస్తుండగా చెవులు బద్దలయ్యేటంత పెద్ద శబ్దం విని ఉలిక్కిపడ్డారు రాజు, రాణి.**

“ఎక్కడో పిడుగుపడ్డట్లుంది” అంటూ రాజు పెరటి తలుపుతీస్తే అతణ్ణే అనుసరించి వచ్చింది రాణి. ఆ దంపతులిద్దర్నీ చల్లని గాలి ప్రేమగా తాకిందప్పుడు.



“ఇది కలా, నిజమా?” అన్నాడు రాజు వాతావరణంలోని మార్పుకి పులకరించిపోతూ. పైకి ఏమీ అనలేదు కానీ రాణి కూడా వాతావరణానికి పరవశిస్తోంది.

వాళ్లు భోజనానికి కూర్చునే ముందు కూడా వేడిగాలులు వీస్తున్నాయి. నెలరోజుల ఎండలమంట చల్లారడానికి ఎన్నిరోజుల వానపడాలో అనుకుంటూ - చల్లదనం తమకు దరిదాపుల్లో లేదని నిరాశా నిస్పృహలకు గురైన ఎందరి భావనలనో భ్రమలుగా మార్చుతూ - రామగుండంలా మండిపోతున్న ఆ నగరాన్ని అరకులోయగా మార్చడానికి కొద్ది క్షణాలు మాత్రమే తీసుకున్న ప్రకృతి - ఏ విజ్ఞానమూ తనకు సాటిరాదని మరోసారి నిరూపించింది.

“స్నానం చెయ్యాలి” - అన్నాడు రాజు.

“భోజనాలయ్యాక స్నానమేమిటి?” మందలించింది రాణి.

“వళ్లంతా చెమటకంపు. ఇన్నాళ్లూ అయితే ఎన్నిసార్లు చేసినా వెంటనే చెమటలు పట్టేస్తున్నాయని మానేసాం. భోజనాలైతే అయ్యాయి కానీ - స్నానం చేసి హాయిగా పడుకుందాం” - అన్నాడు రాజు.

“కావాలంటే మీరు స్నానం చేయండి. స్నానం లేకున్నా నేను హాయిగా పడుకోగలను” - అంది రాణి.

“నేను స్నానం చేసి గుభాళించిపోతుంటే - నువ్వా అలాగే నా పక్కలోకి రావాలి. లేదా ఈ రోజుకి మన పక్కలు వేరు”- అన్నాడు రాజు.


“సరే - మీరు డబల్ కాట్. నేను మడతమంచం” - వెంటనే ఒప్పేసుకుంది రాణి.

మడతమంచం అనగానే రాజుకు తొలిరోజులు గుర్తొచ్చాయి. కాపురం పెట్టిన కొత్తలో వారిద్దరికీ మడత మంచమే డబల్ కాట్ అయ్యేది. ఆ మడత మంచం వెనుకా ఓ కథ వుంది.

బ్రహ్మచారి జీవితం నుంచి గృహస్థు జీవితంలోకి మారబోతూ మడతమంచాన్ని కూడా మార్చాలనుకున్నాడు రాజు. కానీ అందుకు మంత్రి ఒప్పుకోలేదు.

మంత్రి అసలు పేరు మంత్రిప్రగడ కృష్ణమూర్తి. అతడు రాజుకంటే వయసులో పదేళ్లూ, ఆఫీసు సీనియారిటీలో రెండేళ్లూ పెద్ద. జీవితానుభవాలను కాచి వడబోసి సందర్భానుసారంగా ఎంతో బాగా ఉపయోగపడే కషాయాలను సలహాల రూపంలో ఇస్తూ మంత్రిగా ప్రసిద్ధి పొందేడతడు.

**బాబి**



"కాపురం పెట్టిన కొత్తలో మంచం ఎంత చిన్నదిగా ఉంటే మమతానుబంధాలు అంత ఎక్కువగా వృద్ధిచెందుతాయి"- అని మంత్రి రాజుకు సలహా ఇచ్చాడు. రాజు ఆ సలహాలోని మాధుర్యాన్ని ఓ మాసం రోజులు అనుభవించాడు. తర్వాత రాణి వేరే మంచం కావాలంది.

రాజు మంత్రిని సలహా అడిగితే, "నువ్వెప్పుడైనా పెద్ద మంచం కొనాల్సిందే కదా - భార్య అడగ్గానే కొంటే - కొత్త ఖర్చు లేకుండా నీ గ్రేడింగు పెరిగిపోతుంది ఆమె వద్ద " - అన్నాడు.

రాజు అలాగే చేసాడు. కానీ రాను రానూ భార్య తనకు దగ్గర కావడంకంటే దూరంగా పడుకునేందుకు ఇష్టపడుతున్నట్లు అతడికి అనుమానం వచ్చింది.

"అలాంటి అనుమానం వచ్చినప్పుడల్లా కొత్తమంచం వదిలి - మడత మంచం వాల్చుతుండు" - అన్నాడు మంత్రి. రాజు అలాగే చేసాడు కానీ భార్యకు తనపట్ల విముఖత పెరుగుతున్నట్లే అనిపించింది.

మంత్రికి రాణి పెళ్లికి ముందు వేరెవరినైనా ప్రేమించిందేమోనని అనుమానం వచ్చింది. రాజుకు కొన్ని సూచనలు చేశాడు. అవి అనుసరిస్తూ రాజు తన హృదయం ఎంత విశాలమైనదో చెబుతూ పెళ్లికి ముందు రాణికి ఏమైనా అఫైర్సున్నాయేమో తెలుసుకోబోయాడు. రాణి అతడినోట అటువంటి మాట వినడమే పాపమన్నట్లుగా రెండు చెంపలూ వేసుకుని దేవుడి పటం ముందు నిలబడి భర్త మనసునుంచి అటువంటి ఆలోచనలు తొలగించమని ప్రార్థించి ఆ వెంటనే స్నానం కూడా చేసి వచ్చింది.

రాణి భర్తను ఎంతో ప్రేమగా చూసుకుంటుంది. అతడికామెను చూస్తే కార్యేషు దాసీ శ్లోకం గుర్తుకువస్తుంది కానీ శయనేషు రంభా మిస్సవుతుంది.

ఈ వివరాలన్నీ తెలుసుకున్నాక మంత్రి, "నీ భార్య చాలా మంచి అమ్మాయి. ఆమె నీకు భార్య కావడం నీ అదృష్టం. అయితే మన సంప్రదాయంలో శృంగారానికి తగిన స్థానం లేక ఎందరో ఆడపిల్లలు అది పాపం అనుకుంటారు. భర్తకు ఆ విధంగా చేరువకావడంలో తప్పున్నదన్న భావన నుంచి వారు అంత తేలికగా బయటపడలేరు. నీ భార్యకు సైకో థెరపీ అవసరం" - అన్నాడు.

సైకో థెరపీలో మంత్రికి తెలిసిన నిపుణుల్లో నిర్మలాదేవి వద్దకు విషయమిది అని భార్యకు చెప్పకుండా ఆమెను తీసుకుని వెళ్లాడు. నిర్మలాదేవి ఫామిలీ ఫ్రెండులాగే వ్యవహరిస్తూ వారంరోజుల పాటు ఆమెను పరీక్షించింది. ఆమె ఆలోచనలు పూర్తిగా నార్మల్ అనీ భార్యా భర్తల సంబంధం గురించి ఆమెలో ఏ అపోహలూ లేవనీ నిర్మలాదేవి చెప్పేసరికి రాజు చాలా సంతోషించాడు కానీ దానివల్ల అతడి సమస్య తీరలేదు. దాంపత్య జీవితం మొక్కుబడిగానూ, రసహీనంగానూ కొనసాగుతోందతడికి.

బాగా ఆలోచించి మంత్రి రాజుతో, "నీ భార్యకు సెక్సు స్పెషలిస్టుకు చూపించు" - అని సలహా ఇచ్చాడు. వేరే గత్యంతరం లేదని రాజు అందుకు సిద్ధపడ్డాడు. అయితే అక్కడ ఓ ఇబ్బంది వచ్చింది. పేరున్న సెక్స్ స్పెషలిస్టులలో ఆడవాళ్లు ఇద్దరే వున్నారు. వారు దంపతులిద్దర్నీ కలిపి మాత్రమే విచారిస్తారట. ఎందుకో రాజుకి అది రుచించలేదు. భార్య లోపానికి తను డాక్టరు ముందు సంజాయిషీ ఇచ్చుకోవడం ఇబ్బందికరంగా



**బాబి** (కలంపేరు) అసలుపేర్లు: జొన్నలగడ్డ రాజగోపాలరావు, రామలక్ష్మి

1943లో దీపావళి మరుసటిరోజున పుట్టిన రాజగోపాలరావు, 1952లో దీపావళి పదిరోజులు ముందు పుట్టిన రాయవరపువారి ఆడబడుచు రామలక్ష్మి 1966లో వివాహబంధంతో ఒక్కటై 'వసుంధర' అనే కలంపేరుతో రచనా వ్యాసంగం చేస్తున్నారు. బాలసాహిత్యం, క్రైమ్ సాహిత్యంతో 1967లో తొలికథను ప్రచురించిన ఆంధ్రపత్రికనూ, మలికథకే బహుమతినిచ్చిన 'ఆంధ్రప్రభ'నూ వీరు స్ఫూర్తికీ, పునాదికి ప్రాతిపదికగా గుర్తుంచుకుంటారు. 'రచన' మాసపత్రికలో 'సాహితీ వైద్యం' అనే శీర్షిక ద్వారా కొత్త రచనలు ప్రచురిస్తూండే కొన్ని పత్రికల సౌకర్యార్థం వీరు స్వీకరించిన ఇతర కలంపేర్లలో 'బాబి' ఒకటి. వీరి రచనలు telugu one.com లో ఇంటర్నెట్లో లభిస్తాయి. పోటీలను స్ఫూర్తిగా భావించే ప్రతికథనూ పోటీకి వ్రాస్తున్నట్లే భావిస్తారు. ఔత్సాహిక రచయితలుగా కలకాలం కొనసాగాలని ప్రతి పోటీలోనూ పాల్గొంటారు. ఇప్పటికి చాలా పోటీలలో బహుమతులందుకున్నప్పటికీ ప్రతి బహుమతీ వీరికి కొత్త స్ఫూర్తినిస్తుంది. ఆంధ్రప్రభ జన్మదిన వ్యవస్థాపక కథలపోటీ ఇచ్చిన స్ఫూర్తికి వీరు కృతజ్ఞులు. బహుమతికి మాటలు లేవు.

వ్యక్తిగతంగా రాజగోపాలరావు కెమిస్ట్రీలో పిహెచ్ డీ చేసి 1968 నుంచీ భువనేశ్వర్లో సైంటిస్టుగా ఉంటున్నారు. రామలక్ష్మి గృహిణి. ఈ దంపతులకో అబ్బాయి, అమ్మాయి. ఇద్దరికీ పెళ్లిళ్లై సుఖజీవనం చేస్తున్నారు.

పునర్జన్మను పొందిన ఆంధ్రప్రభ వారపత్రిక కొత్తచిగుళ్లతో ఉత్తమాభిరుచిని ప్రతిఫలిస్తూ తెలుగు సాహిత్యానికి ఫలవంతమైన భవిష్యత్తును సూచిస్తున్నందుకు సంపాదకులను, యాజమాన్యాన్నీ అభినందిస్తూ పాఠకులకు శుభాకాంక్షలందజేస్తున్నారు.

అనిపించిందతడికి. పురుష స్పెషలిస్టులు చాలామందే ఉన్నారు. వారు దంపతులను విడివిడిగా ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నారు. తన భార్యను పురుష స్పెషలిస్టు వద్దకు పంపడానికి రాజు సిద్ధంగా లేడు.

మంత్రి రాజు సమస్యను అర్థం చేసుకున్నాడు, "నీ సమస్యను నీ లెవెల్లోనే పరిష్కరించుకోవడం అసాధ్యమేం కాదు. నీ ప్రయత్నాలు నువ్వు చెయ్యి" - అన్నాడు.

ఆ ప్రకారం రాజు రాణిని ఎంతో ప్రేమగా చూసుకునేవాడు. ఆమెను అదేపనిగా మెచ్చుకునేవాడు. ఆమె గుణగణాలను అందరివద్దా పొగిడేవాడు. ఆమె సహనాన్ని అభినందించేవాడు. ఆ సహనంతోనే తనకు అన్నివేళలా సహకరించమని కోరాడు.

రాణి అతని ప్రేమకు కరిగిపోయేది. అతణ్ణి తనూ మెచ్చుకునేది. అతడి గుణగణాలను తనూ అందరివద్దా పొగిడేది. అలా పొగుడుతూనే, "మా వారి మాటలు నమ్మకండి. నా మీద ప్రేమకొద్దీ నాలో లేని సద్గుణాలను ఉన్నట్లూ, ఉన్న దుర్గుణాలు లేనట్లూ చెబుతుంటారు. నాకు ఏ మాత్రం సహనం లేదు. ఆ విషయం మా పనిమనిషి నడిగితే చెబుతుంది" - అంటూంటుంది.

రాణి పనిమనిషి పేరు చుక్క. అది చక్కని చుక్క. వయసు పాతికుంటుంది. కానీ ఇంకా పదహారేళ్ల పిల్లలా ఉంటుంది. కాయకష్టం చేస్తుందేమో - చూడ్డానికి అందమైన శిల్పంలా ఉంటుంది. అప్పర్ మిడిల్ క్లాస్ ఇళ్లలో పనిచేస్తోందేమో - కాస్త ఆధునికంగానే తయారవుతుంది. ఆ యింటా ఈ యింటా చాటుమాటుగా పెద్దింటి పురుషపుంగవులాడే సరసాలను నవ్వుతూ భరించి నాలుగు డబ్బులు సంపాదించగలదు.

చుక్కంటే రాణికి ఇష్టమే. కానీ పనిలో చేరినప్పట్నుంచీ కూడా అదంటే రాణికి తృప్తిలేదు. కారణం రాణికి పని తన పద్ధతి ప్రకారం చెయ్యాలి. చుక్క అన్నీ తన పద్ధతిలో చేసుకుని పోతుంది. ఎన్నిమార్లు చెప్పినా సరేనంటూ తలాడించి - మళ్లీ తన పద్ధతిలోనే కొనసాగిస్తుంది. రాణి చిరాకుపడితే అది సారీ చెబుతుంది. రోజూ దాని సారీ వినడం రాణికి కంపరంగా ఉంటుంది. అందుకని ఒకోసారి అరుస్తూంటుంది. అప్పుడు మాత్రం చుక్క "పదిళ్లలో పనిచేస్తున్నాను. మీ ఒక్కరిని మాత్రం తృప్తి పరచలేకపోతున్నాను...." అనేది నవ్వుతూనే.

చుక్క చక్కగా నవ్వుతుంది. రాణిక్కూడా ఆ నవ్వు ఇష్టం. అలా నవ్వుతూ పనిచేసే వాళ్లు ఈ



**నిర్మాతకు అర్థమైంది!**

అంటున్నది కరీనాకపూర్. 'మైం ప్రేమ్ కీ దీవానీ హూఁ'లో రితిక్ సరసన చేసింది కరీన. చిత్రంలో చుంబనదృశ్యాలున్నా అవి అసభ్యంగా అనిపించనే లేదు. "అదే మా ఇద్దరి మధ్యా వున్న కెమిస్ట్రీ. దాన్ని నిర్మాత సూరజ్ బాగా అర్థం చేసుకున్నాడు. జనం కోరుకునేదాన్ని అతిసహజంగా వారి కళ్ల ముందు ప్రత్యక్షం చేయించదలుచుకున్నాం" అంటున్నది బెబో (కరీన ముద్దు పేరు). అయినా ఇప్పుడు జనానికి కావలసింది నటనే కానీ, ముద్దులూ, కెమిస్ట్రీలూ కాదని కరీనకు తెలిసినట్టు లేదని అనుకుంటున్నారట.

రోజుల్లో అరుదు. రాణి చుక్కను పనిలోంచి తీసేయాలని ఒక్కసారి కూడా అనుకోలేదు. కాని రోజూ ఆమె మీద ఎందుకో ఒకందుకు అరుస్తూనే ఉంటుంది.

రాజు చుక్కను పనిలోంచి తీసేయమని రాణికి సలహా యిచ్చాడు.

"తప్పు దానిది కాదు. నాకు సహనం తక్కువ. అది నా లోపం. దీన్నుంచి బయట పడ్డానికి మెడిటేషన్ చేస్తాను - " అంది రాణి. అప్పట్నుంచీ ఆమె రోజూ కనీసం ఒక్కసారైనా మెడిటేషన్ చేస్తోంది. చేసినప్పుడు పావుగంటకు తగ్గదు.

భర్త తనను రాత్రిళ్లు వేధిస్తుంటే, "మీరూ మెడిటేషన్ చెయ్యండి. యావ తగ్గుతుంది. ప్రశాంతంగా ఉంటుంది - " అనడం మొదలుపెట్టింది.

"ఆమె నీలో యావను చూస్తోంది. ఆ యావ ఆమెలో పుట్టాలంటే నువ్వామెకు దూరంగా ఉండు. ఆమెతో ముక్తసరిగా ఉండు. టూర్లు వేసుకో. ఆమెను పుట్టింటికి పంపించు- " అన్నాడు మంత్రి.

"ఇవన్నీ పాతికేళ్లు కాపురం చేసిన వాళ్లకి చెప్పాల్సిన సూత్రాలు. మాకింకా పెళ్లై ఏణ్ణార్థం కాలేదు. నీ సూత్రాలు పాటించడం నావల్ల కాదు -" అన్నాడు రాజు.

"ఆయుర్వేదంలో శరీరారోగ్యానికి లంకణమే పరమౌషధం. శృంగార జీవితంలో లంకణాన్ని విరహమంటారు. ఆర్నెలలు నా సూత్రాలు పాటించు. ఆ తర్వాత అరవై ఏళ్లొచ్చినా మీ జంట అతుక్కునే ఉంటారు-" అన్నాడు మంత్రి అర్థిస్తున్నట్లుగా.

మంచి వయసులో ఉన్నప్పటికీ రాజు మంత్రి సలహా పాటించాడు. రాణిలో ఏ మార్పూ లేదు. ఆమెలో యావ పుట్టలేదు. అంతలో ఎండలు మండడం మొదలుపెట్టాయి. గ్రీష్మతాపంలోనూ తనలోంచి వసంతుడు తొంగిచూస్తున్న ఉత్తప్పుడే లేనిదీ ఎండల్లో చొరవచేస్తే - వీధిలో సూర్యుడే కాక ఇంట్లో భార్య కూడా మండిపడే ప్రమాదముందని రాజు భయపడ్డాడు.

అలాంటి సమయంలో ప్రకృతి రామగుండంలా మండుతున్న ఆ ప్రాంతంలో ఒక్కసారిగా అరకులోయ చల్లదనాన్ని నింపేసరికి రాజు మనసు వశం తప్పింది.

పరమశివుడంతటివాడు ప్రకృతిముందు తలవంచాడు. రాజనగా ఎంత? మానవుడు - అందులోనూ కలియుగ మానవుడు.

రాణి ఆ వాతావరణంలో మడతమంచం వేస్తే దాన్ని ఆహ్వానంగా భావించి తనూ మడత మంచం మీదకే చేరాడు రాజు. కానీ ఆమె వెంటనే డబల్ కాట్ మీదకు వెళ్లింది. అతడూ డబల్‌కాట్ మీదకు చేరాడు.

"మీరు స్నానం చేసి గుబాళిస్తున్నారు. నేను చెమటకంపుతో ఉన్నాను..." అందామె.

"నీ చెమటక్కూడా మల్లెల పరిమళముంది -" అన్నాడతడు ఆమెకు మరింత దగ్గరవుతూ. అతడు అబద్ధమాడడం లేదు. ఆ ఆకర్షణ ప్రకృతి స్త్రీ పురుషులకిచ్చిన వరం.

"ప్లీజ్ - " అందామె తిరస్కారాన్ని సూచించే గొంతుతో.

"ప్లీజ్ - " అన్నాడతను ప్రాధేయపడుతూ.

ఆమె ఏ మాత్రమూ లొంగలేదు, "ఏమిటి నీ ఉద్దేశ్యం!" అన్నాడతడు అసహనంగా.

"రోజంతా ఇంటెడు చాకిరీతో అలిసిపోయి ఉన్నాను. నా కళ్లు మూతలు పడిపోతున్నాయి..."

"అంత చాకిరీ ఏముంది? ఉన్నదిద్దరం. ఆ ఇద్దరికీ ఓ పనిమనిషికూడా ఉంది..."

"ఓ వారం రోజులు ఆఫీసుకు సెలవుపెట్టి - దాంచేత పనిచేయించుకోండి. ఎంత చాకిరీ ఉందో తెలుస్తుంది..." అంది రాణి.

"అదే నయమనిపిస్తోంది. అదెప్పుడూ నవ్వుతూ ఉంటుంది. నీ ముఖాన నవ్వే ఉండదు."

"అదంతగా నచ్చితే దాని దగ్గరకే వెళ్లి ప్లీజ్ అనండి. నాకూ మీకూ బాధ తప్పుతుంది..."

మ్రాన్పడిపోయాడు రాజు. రాణి ఎంత మాట

అంది!

తను చుక్కతో సంబంధం పెట్టుకోవాలిట. ఓ భార్య భర్తతో అనాల్సిన మాటేనా అది!

ఆరాత్రి రాజుకు అసంతృప్తిగా గడిచిపోయింది.

జరిగినది విని మంత్రి చాలా ఆశ్చర్యపోయాడు, "ఆర్నెల్ల విరహం పనిచేయలేదు. ఎండవేడిని చల్లార్చిన చల్లగాలి పనిచేయలేదు. పైగా భర్త దృష్టిని పనిమనిషి మీదకు మళ్లించింది. సాధారణంగా ఏ భార్యా తనకు తానై భర్త దగ్గర పరాయి స్త్రీ ప్రసక్తి ఆ పద్ధతిలో తీసుకురాదు. నీ సమస్య చిన్నదనుకున్నాను. కానీ అది చాలా పెద్దది. ఇన్నాళ్లూ మనం పెద్ద పామును చిన్న కర్రతో కొడుతున్నాం. ఇక లాభం లేదు. గన్ తీయాల్సిందే - " అన్నాడతను.

రాణి అంతమాటందంటే చుక్క కురూపి అయుండాలి. కానీ చుక్క కురూపి కాదు. చక్కని చుక్క. కాబట్టి రాణి తనకు శృంగారపరమైన వేధింపు తప్పడం కోసం భర్తను చుక్కకు త్యాగం చెయ్యడానికి సిద్ధపడుతోందనే అనుకోవాలి. బహుశా రాజు అందుకు సిద్ధపడడని కూడా ఆమె నమ్ముతూండి ఉండాలి. ఆ నమ్మకం వమ్మయితే!?

చుక్కకు వెయ్యిరూపాయలు అప్పు కావాలి. ఎవరినడిగినా ఇవ్వడం లేదు. దానికి ఏ సరసుడూ దొరకడమూ లేదు. అది రాణిని పది రోజులుగా బ్రతిమాలుకుంటోంది. నెలాఖరుకల్లా డబ్బు జతపడకపోతే దాని గుడిసె వేలమై పోతుందిట. మొగుడు డబ్బు సంపాదించుకొస్తానని ఆర్నెల్ల క్రితం దూరప్రాంతాలకు పోయి ఇంతవరకూ రాలేదు. దాని ఇద్దరు పిల్లలూ కాస్త మంచిబడిలోనే చదువుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గుడిసె పోగొట్టుకుంటే దాని బ్రతుకు బజార్న పాలవుతుంది.

రాణి దానికి డబ్బివ్వనని తెగేసి చెప్పింది. ఆ విషయం రాజుకీ చెప్పింది.

ఈ పరిస్థితిని అనుకూలంగా తీసుకోమని మంత్రి రాజుకు సలహా ఇచ్చాడు.

ఆ ప్రకారం రాజు ఆ రోజు రాత్రి, "చుక్క విషయంలో నువ్వు చెప్పింది ఉభయ తారకంగా బాగుంటుందనిపించింది. దానికి అర్జంటుగా డబ్బు కావాలంటే లేదన్నావుగా. నన్నడగమని చెప్పు - " అన్నాడు రాణితో.

"మంచిది రేపట్నించి ఉదయం స్నానం చేశాక గంటసేపు ధ్యానంలో ఉందామనుకుంటున్నాను కూడా - " అంది రాణి.

రాజు చాలా ఆశ్చర్యపోయాడు.

మర్నాడు రాజు చుక్క తన గదిలోకి వచ్చి డబ్బడగ్గానే దాని చేయి పట్టుకున్నాడు. అది విడిపించుకునే ప్రయత్నం చెయ్యలేదు. భార్యమీద పగ తీర్చుకుంటున్నానని తన్ను తాను వంచించుకుంటూ అతడామెను దగ్గరగా తీసుకున్నాడు.

పరాయి ఆడది - ప్రతిఘటన లేదు. రాజుకు చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది.

రాజు ఆమెకు వందరూపాయల నోటిచ్చి, "నెలాఖరులోగా వెయ్యి రూపాయలూ పట్టుకుపో - " అన్నాడు.

ఆ తర్వాత రోజంతా రాజు గిల్టీగా ఫీలయ్యాడు. రాణి మాత్రం ఇంట్లో ఏమీ జరగనట్లే ప్రవర్తించింది. రాజు జరిగిందానికి తనను తనే నిందించుకుని మళ్లీ అలాంటి తప్పు జరక్కుండా తన్ను తాను నిగ్రహించుకోవాలనుకున్నాడు.

మర్నాడు చుక్క ఒంటరిగా రాజు గదిలోకి



అడుగుపెట్టింది. అతడి మనసు కుక్కతోకే అయింది. చుక్క ఇంకో వంద రూపాయలు తీసుకుని వెళ్లిపోయింది.

"ఏర్పాటు బాగానే ఉంది కానీ - ఖర్చుకాస్త ఎక్కువే" - అనుకున్నాడతడు. అయితే ఈ వివరాలన్నీ అతడు మంత్రికి చెప్పలేదు. మనిషి తన గొప్పతనాన్ని చెప్పుకున్నట్లుగా తక్కువవడాన్ని ఇతరుల ముందు ఒప్పుకోలేడు. మంత్రికూడా అతణ్ణి నొక్కించలేదు.

వెయ్యిరూపాయల ఒప్పందం అయిపోగానే రాజు చుక్కతో, "అవసరంలో ఉన్నావనీను, ఇలాంటివి నాకు కొత్తకాబట్టీ ఆదిలో కాస్త ఎక్కువ ఖర్చుపెట్టాను. నువ్వు నాకు నచ్చావు. కాబట్టి ఇకమీదట నెలకింతని మాట్లాడుకుందాం - " అన్నాడు.

"సారీ - బాబుగారూ - నేనుకూడా వెయ్యి రూపాయల అవసరంతోనే ఇందుకొప్పుకున్నాము కానీ - ఎల్లకాలం ఇది నావల్ల కాదు. జరిగింది మర్చిపోండి - " అంది చుక్క.

"మర్చిపోవడం నావల్ల కాదు. నీరేటు చెప్పేసేయి - బెట్టు చెయ్యకు - "అన్నాడు రాజు.

"ఏంటి బాబూ - రేటంటున్నారు - నేను బోగం దాన్ననుకున్నారా?" అంది చుక్క కోపంగా.

రాజు ఏమీ బదులివ్వకుండా చిన్నగా నవ్వాడు. నువ్వు బోగం దానివి కాక ఇంకెవరివిలే అన్నట్లుందా నవ్వు.

చుక్క తక్కువేం తినలేదు, "బాబూ, బోగం దానికి డబ్బే ముఖ్యం. సుఖం కాదు. ఎవర్నీ కాదనే స్వతంత్ర్యం దానికుండదు. అలా కాకుండా తాము సుఖపడుతూ, డబ్బూ సంపాదించుకుంటూ, ఎంతో కొంత స్వతంత్రమున్న వాళ్లూ ఉన్నారు. వాళ్లెవరో ఎక్కడుంటారో ఏం చేస్తుంటారో మీకూ తెలుసు. వాళ్లు చేసేవన్నీ కథలు కథలుగా రాస్తుంటే మీరూ చదివి వినోదిస్తారే తప్ప వాళ్లను బోగం వాళ్లనరు కదా! నేనూ వాళ్లలాంటి దాన్నే - " అంది.

"నేను నిన్ను బోగం దానినన్నానా నెలకింతని మాట్లాడుకుందామని భుజాలు తడుముకుంటావెందుకు?" అన్నాడు రాజు.

"నా భుజాలు నేనెప్పుడూ తడుముకోను. మిమ్మల్ని తడమనిచ్చాను కదా అని బోగందానిలా చూస్తే సహించను. మీరనుకునే నీతి నాకు నీతి కాదు. డబ్బిచ్చి నన్ను దగ్గరగా తీసుకున్నవాళ్లు పదిమందికి పైనే ఉండొచ్చు. అంతమాత్రాన నేను బోగం దాన్నయిపోను. ఎందుకంటే నాకంటే గొప్పవాళ్లు నన్ను చేరదీస్తే నాకూ అదో తృప్తి...."

"మరి నేనూ నీ కంటే గొప్పవాణ్ణి కదా - ఏమిటి నీ అభ్యంతరం?" అన్నాడు రాజు.

"నిజం చెబుతాను. ఏమీ అనుకోరు కదా బాబూ - " అంది చుక్క.

"ఏం - నేను గొప్పవాణ్ణి కాదా!"

"మీరు డబ్బుకు గొప్పేమో కానీ - ఆడదానిక్కాదు బాబూ!" అంది చుక్క.

రాజు షాక్ తిన్నాడు.

చుక్కకు డొంక తిరుగుడుగా మాట్లాడ్డం రాదు. ఆమె చెప్పిన ప్రకారం రాజు ఆడదాన్ని సుఖపెట్టలేడు. అతడితో నాలుగురోజులు గడిపితే ఆడదానికి ఆ యావపోయి మగాడంటే విరక్తి పుడుతుంది. తనకు నాలుగు రకాల పరిచయాలుండబట్టి కానీ - మొదటే రాజుతో పరిచయమై ఉంటే మళ్లీ ఆ సుఖం గురించి తలిచేది కాదు. ఆవసరం కొద్దీ ఓ పదిరోజులు భరించినా - ఆ తర్వాత అతణ్ణి విడిచిపెట్టకపోతే ఆమె బోగందే అనిపించుకుంటుంది.

"నా భుజాలు నేనెప్పుడూ తడుముకోను. మిమ్మల్ని తడమనిచ్చాను కదా అని బోగందానిలా చూస్తే సహించను. మీరనుకునే నీతి నాకు నీతి కాదు. డబ్బిచ్చి నన్ను దగ్గరగా తీసుకున్నవాళ్లు పదిమందికి పైనే ఉండొచ్చు. అంతమాత్రాన నేను బోగం దాన్నయిపోను. ఎందుకంటే నాకంటే గొప్పవాళ్లు నన్ను చేరదీస్తే నాకూ అదో తృప్తి...."

ఈ మాటలన్నీ చెప్పి, "నాకిప్పుడు అమ్మగారి మీద ఎంతో జాలిగా ఉంది" అంది చుక్క.

రాజు మ్రాన్పడిపోయాడు. అక్కణ్ణుంచి చుక్క వెళ్లిపోయాక కూడా చాలాసేపటి వరకూ అలాగే నిలబడి ఉండిపోయాడు. క్రమంగా తేరుకుని జరిగిందంతా నెమరు వేసుకున్నాక అతడికి చుక్కమీద చెప్పలేనంత కోపం వచ్చింది.

"చుక్కకి చాలా పొగరు. దాన్ని భరించలేకే నువ్వు సహనం కోల్పోతున్నావని ఇప్పటికి అర్థమైంది నాకు. వెంటనే దాన్ని పనిలోంచి తీసేయ్...." అన్నాడతడు భార్యతో.

"వద్దండీ! ఇప్పుడిప్పుడే అది నా పద్ధతులన్నీ అలవాటు చేసుకుంటోంది. నా మాటలు అక్షరాలా పాటిస్తోంది...." అంది రాణి.

"ఉన్నట్లుండి అంత మార్పెందుకొచ్చిందో అడగలేకపోయావూ?" ఉక్రోషంగా అడిగాడు రాజు.

"అడిగానండీ - ఇన్నాళ్లూ మీ మనః స్థితి తెలియక అపార్థం చేసుకున్నానమ్మా - నాకిప్పుడు మీమీద చాలా జాలిగా వుంది - అంది. యజమానురాలిమీద జాలిపడే పనివాళ్లుండరు. అంతా నా అదృష్టం. ఇప్పుడిక దాన్ని పనిలోంచి తీసే ప్రసక్తే లేదు..." అంది రాణి.

"నీ తాహతేమిటి దాని తాహతేమిటి? అది నీమీద జాలిపడుతుందా.. ఎంత పొగరు? నా మాట విను. ఆ పొగరుబోతును వెంటనే పనిలోంచి తీసేయ్ - ..." అన్నాడు రాజు.

"భలే వారే - జాలిపడితే పొగరంటారేమిటి? నా మీద జాలిపడే మనిషి ఇంకొక్కరుంటే చెప్పండి. ఎవరో ఎందుకు - మీ సంగతే చెప్పండి - మీకు నామీద జాలి ఉందా?" అంది రాణి.

ఉలిక్కిపడ్డాడు రాజు. ఆమె ప్రశ్నలో అతడికి ఏదో సందేశం వినిపించింది.

జాలి...

కష్టాల్లో ఉన్న మనిషికి సమస్యా పరిష్కారాన్ని మించి తృప్తి నిచ్చేది జాలి. అయితే జాలి పడాల్సిన దశకు చేరుకోవాలని ఏ మనిషీ కోరుకోడు. జాలిపడాల్సిన స్థితిలో ఉన్నానని ఏ మనిషీ ఒప్పుకునేందుకు సిద్ధపడడు.

రాణి జాలిపడాల్సిన స్థితిలో ఉన్నానంటోంది. చుక్కలాంటి పనిమనిషినుంచి కూడా జాలిని ఆశిస్తోంది. అంటే ఆమె తనకు చెప్పుకునేందుకు తటపటాయించే సమస్యతో సతమతమవుతోందా?

చుక్క అన్న మాటలు రాజు చెవుల్లో గింగురుమంటున్నాయి. అతడిక ఆలస్యం చేయలేదు. అతడు వెంటనే డాక్టర్ని కలిసాడు. ఆ తర్వాత దంపతులిద్దరూ లేడీ స్పెషలిస్టును కలుసుకున్నారు. అప్పుడు రాజుకు అర్థమయింది. తను కోరిన సుఖంలో తనకు తెలియని పెద్ద సమస్య ఉంటే - ఆ సమస్యకు పరిష్కారం - ఎంతో ఎంతో చిన్నది!

ఆ తర్వాత నుంచి ఆ దంపతులు ఒకరినొకరు అతుక్కునే ఉంటున్నారు. యజమానురాలిమీద జాలిపడితే తనకు పనిపోయే ప్రమాదముందని చుక్క జాగ్రత్తగా వుంటోంది. రాజు జీవితంలో వచ్చిన మార్పుకు తానిచ్చిన సలహాయే కారణమన్న భ్రమలో పడి మంత్రి తెగ మురిసిపోతున్నాడు. డాక్టర్ల సలహాలే తమ కాపురాన్ని చక్కబర్చాయని అర్థమైనా తనను డాక్టరు వద్దకు పంపడం వెనకాల రాణి వేసిన బృహత్ప్రథకం కానీ ఉన్నదా అన్న అనుమానం రాజును వె ధిస్తూంటుంది. ఒకటి రెండుసార్లు అడిగితే, "అదే నిజమని మీరనుకుంటే అందుకు నేను చెల్లించిన మూల్యం చాలా తక్కువ. మీ కొద్ది క్షణాల పవిత్రత కంటే నాకు నా నూరేళ్ల పంట ముఖ్యం - "అని ఊరుకుంది రాణి.

■